# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

## టెండర్ ప్రకటన

M1/797(04)/2026-DPTO/KRI/MTM

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం,
కృష్ణాజిల్లా మచిలీపట్నం తేదీ: 12.06.2026

విషయం:- ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., కృష్ణాజిల్లా నందుగల బస్సు స్టేషన్లలో మరియు బస్ డిపోలలో దిగువ పనుల కొరకు మ్యాన్ పవర్ సప్లై చేయుటకు గాను టెండరులలో పాల్గొనటానికి అనుభవం మరియు ఆసక్తి గల మ్యాన్ పవర్ ఏజెన్సీల నుండి నిర్ణిత ఫారంలో సీల్డ్ టెండర్స్ కోరబడు చున్నవి.

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ పేరు | పని స్వభావం | నియమించాల్సిన పని వాళ్ళ సంఖ్య | కాంట్రాక్టు కాలపరిమితి | ధరావత్తు సొమ్ము (రూ) | కాంట్రాక్టు కనీస విలువ 7% లాభంతో పిఎఫ్ కోడ్ ఉన్నచో (రూ) |
|---|---|---|---|---|---|---|
| 1 | అవనిగడ్డ | **HSD OIL TOP UP:**గ్యారేజీ నందు ఆర్టీసీ మరియు అద్దె బస్సులకు హెచ్ ఎస్ డి ఆయిల్ నింపుట(**HSD OIL**) మరియు వాటి వివరములు రికార్డు నందు మరియు కంప్యూటర్ నందు పొందుపరచుట చలానా తీయుట తదితర పనులు చేయుటకు. | **E.03** అన్ స్కిల్డ్ | **2+1** | **15000/-** | **47115/-** |
| 2 | గుడివాడ | **MECHANIC:** డిపో గ్యారేజ్ నందు మెకానికులుగా పనిచేయుటకు ఐటిఐ విద్యార్హత కలిగిన వ్యక్తులను నియమించుట | E.02 స్కిల్డ్ | **2+1** | 10000/- | 44610/- |
| 3 | మచిలీపట్నం | **BUS STATION ENQUIRY: 1)**బస్ స్టేషన్ నందు కంట్రోల్ చార్ట్ , అనౌన్స్మెంట్ మరియు డాక్ డిస్పాచింగ్ నిర్వహించుట **2)** మాన్యువల్ టెలిఫోన్ విచారణ, అనౌన్స్మెంట్, రిజర్వేషన్ పరిస్థితి వివరించుట **3)** ట్రాఫిక్ సంబంధిత రిపోర్టు రూపొందించుట మొదలైన పనులు చేయవలెను | **E.03** అన్ స్కిల్డ్ | **2+1** | **15000/-** | **47115/-** |
| 4 | మచిలీపట్నం | **Contract for issue of non stop tickets at MTM-VJA at MTM B/s & 3 Piller Center/By pass :** మచిలీపట్నం విజయవాడ - నాన్ స్టాప్ బస్సులకు **3 Piller Center/By pass** వద్ద కమిషన్ పద్ధతి పై టికెట్లు ఇచ్చుటకు కమిషన్ ఏజెంట్ల నుండి టెండర్లు కోరడమైనది. | **E.02** అన్ స్కిల్డ్ | **2+1** | **200000/-** | సెక్యూరిటీ డిపాజిట్ **Rs. 7,60,000/-** |
| 5 | మచిలీపట్నం<br>అవనిగడ్డ<br>గుడివాడ<br>గన్నవరం<br>ఉయ్యూరు | మచిలీపట్నం డిస్పెన్సరీ నందు ఫార్మసిస్ట్ ను సప్లై చేయుట కొరకు టెండర్ లో పాల్గొనుటకు అనుభవం మరియు ఆసక్తి గల వారి నుండి నిర్మిత ఫారంలో సెల్లు టెండర్లు కోరడమైనది | **E.01 Paramedical staff wages** | **2+1** | **5000/-** | **25541/-** |
| 6 | మచిలీపట్నం<br>అవనిగడ్డ<br>గుడివాడ<br>గన్నవరం<br>ఉయ్యూరు | **BLANKETS:** ఏ.సి బస్సు లలో దుప్పట్లు, బెడ్ షీట్లు, దిండు కవర్లు మరియు కర్టెన్లను మెషిన్లు ఉపయోగించి ఉతుకుట, శుభ్రపరుచుట, ఇస్త్రీ చేసి, కవర్లలో ఉంచి సరఫరా చేయుటకు.<br>**NOTE :BLANKETS సంబంధించిన టెండర్ ఫారాలు డిపోలలో Rs.1180 రూపాయలకు అమ్మబడును.** | 2 Years only | | **70,000/-** | నగదు **Rs. 2,35,000/-** మరియు బ్యాంకు గ్యారంటీ **Rs.2,35,000/-** మొత్తం సెక్యూరిటీ డిపాజిట్ **Rs.4,70,000/-** |

1) పైన తెలియజేయబడిన కొన్ని కాంట్రాక్టు పనులకు 7% ప్రాఫిట్ మార్జిన్ మాత్రమే అనుమతించబడును. కమిషన్ రేట్ మరియు పీస్ రేటు ప్రకారం అనుమతించబడును.

Scanned with OKEN Scanner

2) కాంట్రాక్టు పొందిన టెండర్ దారుడు G.S.T.కోడ్ కలిగి ఉన్నచో ప్రతినెలా కాంట్రాక్టు విలువ మొత్తమునకు G.S.T. కట్టవలెను అదనముగా కట్టిన G.S.T. విలువను తిరిగి పొందగోరిన యెడల సదరు G.S.T. నకలు నెలవారి క్లెయిమ్ తో జత పరచవలెను మరియు కాంట్రాక్టు విలువపై G.ST(C.G.ST-1%, S.G.ST-1%), T.D.S. 2% మినహాయింపబడును

3) టెండరుదారులు నిర్దేశించిన మొత్తానికన్నా తక్కువ గాని ఎక్కువ గాని కోట్ చేయరాదు. అట్లు కోట్ చేసినట్లయితే అట్టి టెండర్లు తిరస్కరించబడును మరియు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించబడదు.

4) టెండరు షెడ్యూలులో తెలుపబడిన కాంట్రాక్టు పనుల కొరకు ప్రతిపనికి టెండరు ధరఖాస్తులు విడి విడి గా ధాఖలు చేయవలెను.

5) టెండర్ ఫారం ఎవరి కొరకు తీసుకున్నారో వారి పేరు మీద మాత్రమే టెండర్ వేయవలెను.

6) ఒక వ్యక్తి పేరు మీద ఒక టెండరు మాత్రమే దాఖలు చేయవలెను. అదే వ్యక్తి వివిధ ఏజెన్సీ / సొసైటి / సంస్థలలో వివిధ హోదాలలో ఆ సంస్థల పేర్లు మీద టెండర్లు దాఖలు చేసినచో ఆ టెండరు ఫారం తిరస్కరించబడును. మరియు ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును.

7) ఏ క్షణము నందైన ఏ కారణం తెలుపకయే టెండర్ రద్దు చేయుటకు లేదా తిరస్కరించుటకు టెండర్ కమిటీకి అధికారం కలదు.

8) టెండర్ పొందిన వారి యొక్క ఈ ఎండి రుసుము సెక్యూరిటీ డిపాజిట్ గా మార్చబడును.

9) ధరావత్తు సొమ్ముఏదైనా జాతీయ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అకౌంట్స్ ఆఫీసర్, ఏపీ పి టి డి, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి పేరు మీద పొంది టెండర్ ఫారముతో జత చేయవలెను.

10)టెండరుదారుడు టెండరు దాఖలు చేయు సమయమున టెండరు యొక్క కవరు మీద తాను టెండరు వేయదలచిన కాంట్రాక్టు పని పేరు, బస్ స్టేషన్ గురించి స్పష్టంగా వ్రాయాలి.

11)టెండర్లు ఆర్టీసీ ప్రధాన కార్యాలయము నుండి జారీ చేయబడిన మరియు అమలులో ఉన్న ఆదేశములను అనుసరించి టెండరు దారులు / వారి అధీకృత వ్యక్తులతో జరుపు చర్చలకు లోబడి ఎంపిక చేయబడును.

12)పైన తెలిపిన పనుల వివరములు / ప్రదేశములు, తదితర సమాచారము కొరకు టెండరు ఫారములను వేయకముందే సంబంధిత డిపో మేనేజర్ గారి ఆఫీసు నందు సంప్రదించగలరు.

13)ప్రస్తుతము నడుస్తున్న కాంట్రాక్టు కాలపరిమితి పూర్తి ఐన తరువాతనే క్రొత్త కాంట్రాక్ట్ అలాట్ చేయబడును.

14)కనీస వేతనం+PROFIT MARGIN కన్నాతక్కువ & ఎక్కువ కోట్ చేసిన ధరఖాస్తును తిరస్కరించబడును మరియు ధరావత్తు సొమ్మును సంస్థ ఖాతాకు జమ చేయబడును.

15) టెండర్లలో పాల్గొనే కాంట్రాక్టు దారుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడై ఉండవలెను.

16)టెండరు ఫారములను సంబంధిత డిపో మేనేజర్ వారి కార్యాలయం నుండి ఆఫీసు పని దినములలో కొనుగోలు చేయవచ్చును టెండర్ ఫారం ధర దిగువ విధముగా ఉన్నది.

A) మచిలీపట్నం డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్స్ ఏ క్లాస్ బస్ స్టేషన్కు రూ.1180/-

B) బి క్లాస్ బస్ స్టేషన్ కు రూ. 885/-

C) సి క్లాస్ బస్ స్టేషన్ కు రూ. 295/-

D) BLANKETS & PHARMACIST కు సంబంధించిన టెండర్ ఫారాలు డిపోలలో Rs.1180/- రూపాయలకు అమ్మబడును.

17)టెండర్ ఫారంల అమ్మకాల తేదీ 18.06.2026 నుండి 02.07.2026 వరకు సంబంధిత డిపో మేనేజర్ వారి కార్యాలయం నుండి పని దినములలో ఉదయం 10.30 గం!! ల నుండి సాయంత్రం 05.00 గం!! ల వరకు పొందవచ్చును.

18) పూర్తిచేసిన టెండర్ పారములను డిస్టిక్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, ఏపీఎస్ఆర్టీసీ, మచిలీపట్నం వారి ఆఫీసు నందు ది 03.07.2026. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు టెండర్ బాక్స్ నందు వేయవలెను.

19)అదే రోజు మధ్యాహ్నం 03.00 గంటలకు టెండర్లు వేసిన వారి సమక్షంలో గాని వారు ఆదరైజ్డ్ గా పంపిన ప్రతినిధుల సమక్షంలో గాని టెండర్ బాక్స్ తెరవబడును.

20) టెండర్ పొందిన ప్రతి కాంట్రాక్టర్ తప్పనిసరిగా తన యొక్క టెండర్లలో నిర్దేశించిన ప్రతి ఒక్క వర్కర్ కు 10 లక్షలకు తగ్గకుండా ప్రమాద బీమా పాలసీ చేయించి అగ్రిమెంట్తో కలిపి తప్పనిసరిగా సమర్పించాలి

21)పి.యఫ్, ఇ.యస్.ఐ, లేబర్ లైసెన్సు మరియు కాంట్రాక్ట్ లేబర్ (R&A) ACT,1970 (License of contractor Establishment) కలిగి ఉండవలెను.

22)నియమించబడిన పని వాళ్ళ సంఖ్య తగ్గవచ్చును లేదా పెరగ వచ్చును.

23)నిర్ణయించిన పనులకు సంబంధించిన విధులు- నిబంధనలు టెండర్ ఫారంతో పాటు ఇవ్వబడును.

జిల్లా ప్రజా రవాణా అధికారి
కృష్ణాజిల్లా మచిలీపట్నం

Scanned with OKEN Scanner